శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కుంభాభిషేకంలో పాల్గొన్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు,నాయకులు





**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడుగ్రామంలో కొలువైవున్న శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం కుంభాభిషేక మహోత్సవంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు మేళ్ల చెరువు ఆంజనేయశర్మ, సూరా శ్రీనివాసులురెడ్డి,జడ్‌పిటిసి మెంబర్ సూరా ప్రదీప, ఆలయ చైర్మన్ పెనకా ప్రభాకర్‌రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు.ప్రశాంతిరెడ్డి శ్రీవేణుగోపాలస్వామి దర్శించుకున్న అనంతరం హోమంలో హోమద్రవ్యాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతు తాను ఒక భక్తురాలుగా ఆలయానికి వచ్చానని చెప్పారు.ఎన్నికల ప్రచారం ఇంకా ప్రారంభించలేదని, తెలుగుదేశం,బిజెపి,జనసేన నాయకులందర్ని కలుపుకొని ప్రచారంలోకి వెళతానని ఆమె చెప్పారు. తనతో అవసరం ఉన్న నాయకులు,ప్రజలు ఎప్పుడైనా తన ఇంటికి రావచ్చునని ఆమె తెలిపారు. అనంతరం తెలుగుదేశం నాయకులు సూరా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మొట్టమొదట తమ గ్రామానికి దైవకార్యక్రమంలో పాల్గోనడం ఆనందంగా ఉందని అన్నారు.ఆమె తప్పకుండా మంచి మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. టిడిపి పార్టీలోముందు నుండి వున్న వారిని కలుపుకొని పోయి ప్రశాంతక్కను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు నాపా వెంకటేశ్వర్లునాయుడు, మాజీ జడ్‌పిటిసి మెంబర్ పుట్టా ధనలక్ష్మీ, నాయకులు పుట్టా రంగనాదం, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, హరికిషోర్‌రెడ్డి,పంచేడు గ్రామానికి చెందిన పెద్దలు తదితరులు పాల్గోన్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు మేళ్ల చెరువు ఆంజనేయశర్మ నిర్వహించారు.

## బుచ్చి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా బిట్టా శ్రీనివాసులు



**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన బిట్టా శ్రీనివాసులును కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులుగా అధిష్టానం ప్రకటించింది.ఈ సందర్భంగా బిట్టా శ్రీనివాసులు మాట్లాడుతు జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి నేతృత్వంలో పార్టీబలోపేతం అయ్యేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ సందర ్భంగా ఆయన అఖిలబారత కాంగ్రెస్ కమీటి అద్యక్షులు మల్లికార్జునఖర్గే, సోనియాగాందీకి, రాహుల్ గాందీకి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమీటి అద్య క్షులు వైఎస్ షర్మిలకి,జిల్లా అద్యక్షులుచేవూరు దేవకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు.

# గెలుపు కోసం అకుంఠిత దీక్షతొ పని చేయండి



**నెల్లూరు రూరల్ మార్చి 16, ప్రభాతవార్త,** అభ్యర్థుల గెలుపు కోసం అకుంఠిత దీక్షతో పని చేయాలంటూ మండల నాయకులకు ఎంపీ అభ్యర్థి విజయ్‌సాయిరెడ్డి పిలుపునిచ్చారు.సిటీ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో వారితో సమావేశం అయ్యారు.ఐదు సంవత్సరాల కృషితో అధికారంలోకి వచ్చి ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలించిన మన పార్టీని మరో సారి గెలిపించి,ఏపిలో సంక్షేమ రాజ్యం నిరంతరాయంగా కొనసాగడానికి వచ్చే ఎన్నికలకు మనమందరం అకుంఠిత దీక్షతో పనిచేయాలని వైయస్సార్సీపి నెల్లూరు పార్లమెంటు సమన్వయ కర్త,రాజ్యసభ సభ్యులు శ్రీ విజయసాయిరెడ్డి పిలుపు నిచ్చారు.వైఎస్సార్సీపి మండల అధ్యక్షు లు,జేసిఎస్ మండల ఇంచార్జీలు,జేసిఎస్ జిల్లా కోర్డినేటర్ల, అసెంబ్లీ నియోజకవర్గాల పోలింగ్ బూత్ కమిటీల ఇంచార్జీలలో నెల్లూరు జిల్లా కార్యాలయంలో విజయసాయిరెడ్డి నేతృత్వంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నుంచి అత్యంత కీలకమైన పోలింగ్ బూత్ స్థాయి వరకూ ఎన్నికల కార్యక్షేత్రంలో అత్యంత ప్రధాన భూమికి నిర్వహించే మీ అందరితో భేటీ కావడం సంతోషంగా ఉందన్నారు.నెల్లూరు జిల్లాలో ప్రతి గ్రామంలో,అందులోని అన్ని వార్డుల్లో,పట్టణా లు. నగరాలు వాటిలోని వార్డుల్లో పోలింగ్ కేంద్రాల వారీగా ప్రజలతో సంబంధాలు కొనసాగించాలన్నారు.నెల్లూరు జిల్లాలో మన పార్టీ విడిచి పెట్టి తెలుగుదేశం పార్టీకి వెళ్లిన వారు వైయస్సార్ పార్టీలో చేరి కన్నతల్లి లాంటి పార్టీని వెన్నుపోటు పొడిచిన వారికి ప్రజలే బుద్ధి చెబుతున్నారు.ఒక సామాన్యుడికి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చిన మా పార్టీ అధినేత జగన్ కి నెల్లూరు సిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ అన్నారు.పార్లమెంటు అభ్యర్థిగా విజయసాయిరెడ్డి ని ప్రకటించడంతో నాతో పార్టీ కేడర్ కు కొండంత అండ లభించిందన్నారు.నన్ను ఎమ్మెల్యేగా విజయసాయిరెడ్డి గారిని పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించాలని ఆయన కోరారు.ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జెసిఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పుత్త శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అమరజీవి త్యాగనిరతి వెలకట్టలేనిది**

నెల్లూరు పార్లమెంటరీ వైయస్సార్సీపి సమన్వయకర్త విజయ సాయి రెడ్డి అమరజీవి పొట్టి శ్రీరాములు రాష్ట్ర అవతరణ కోసం చేసిన త్యాగం వెలగట్ట లేనిదని జిల్లా వైయస్సార్సీపి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు.నగరంలోని మాగుంట లేఔట్‌లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయసాయిరెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సిటీ నియోజకవర్గ మన్వయకర్త ఖలీల్ అహ్మదిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మండలపూడి శ్రీకాంత్ రెడ్డి వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి ఎట్టకేలకు శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబా బునాయుడు సమక్షంలో మళ్లీ టిడిపిలో చేరారు. శుక్రవారం వైసిపికి ఆయన రాజీనామా చేయడం తెలిసిందే. ఈ రోజు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్ధి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో వంటేరు టిడిపి తీర్ధం పుచ్చుకున్నారు. గతంలో వంటేరు వేణుగోపాలరెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా మంచిగా పనిచేశారని, ఆ చరిత్ర ఆయనకు వుందని టిడిపిలో చేరడం సంతోషంగా వుందని చంద్రబాబు కితాబు ఇచ్చారు. టిడిపి కండువను కప్పి వంటేరును పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వంటేరు మాట్లాడారు. తనకు రాజకీయ భవిష్యత్ కల్పించిన తెలుగుదేశం పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా వుందని తెలిపారు. తాను మళ్లీ తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముఖ్యకారకులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని తెలిపారు.కావలి, ఉదయగిరి నియోజకవర్గాలలో శక్తివంచన లేకుండా పనిచేసి టిడిపిజెండాను ఎగురవేస్తాన్నారు. వేమిరెడ్డికి మంచి మెజార్టీ తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొన్నారు. వంటేరుతో పాటు మాజీ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పార్టీలో చేరారు.

# అమరజీవి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి



**నెల్లూరు అర్బన్,మార్చి16,ప్రభాతవార్త** అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి లవన్న అన్నారు.శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అమర జీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి లవన్న మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఫలితంగా 1953లో అక్టోబర్ 1న తెలుగు మాట్లాడే ప్రజల కోసం కర్నూల్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేశారని అన్నారు.పొట్టి శ్రీరాములు నెల్లూరులో జన్మించడం గర్వకారణమన్నారు .ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన బిఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు కమిటీ వర్కింగ్ చైర్పర్సన్ వైకుంఠం రామకృష్ణయ్య మాట్లాడుతూ 1901 మార్చి 16న నెల్లూరులో జన్మించారని భాషప్రయుక్త రాష్ట్రాల కోసం నాంధి పలికి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంనుండి కావాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్షతో 1952లో డిసెంబర్ 15వ తేదీన తుదిశ్వాస విడిచారన్నారు.ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం జడ్జి జింకారెడ్డి శేఖర్,డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వై.వెంకటయ్య,కలెక్టరేట్ సిబ్బంది,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి

### టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అమరజీవి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా కావ్య తనదైన శైలిలో అమరజీవి గొప్పతనాన్ని, త్యాగనిరతిని కొనియాడటంతో చప్పట్ల వర్షం కురిసింది. అధ్యాపకుడైన కావ్య ప్రసంగం అందరిని ఆకట్టుకుంది. కావలిలో మంచి సెంటర్‌లో అమరజీవి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని కావ్య హామీ ఇచ్చారు.కావలి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి వైశ్య నేతలు తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, ప్రాసప్రవీణ అన్నదాత మణి, చవల రామకృష్ణ, తటవర్తి రమేష్, కటకం రాము, కర్నాటి సుబ్బారావు, గాదంశెట్టి మధుసూ దన్‌రావు, నేరెళ్ల జ్వాలా చంద్ర, ఏల్చూరు వెంకట్, పట్టణంలోని వైశ్య వ్యాపార నేతలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## తూముల షట్టర్ గేట్లు కుంభకోణంపై సమగ్ర విచారణ జరపించండి



నెల్లూరు అర్బన్,మార్చి16,ప్రభాతవార్త బిజెపి నమామీగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్0నెల్లూరు డిఆర్ఓ లవన్నకు విజ్ఞప్తి చేశారు.జలవనరుల శాఖ పరిధిలో ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ద్వారా నిధులు
తీసుకుని అదే పనులకు ఎఫ్టిఆర్ పనుల కింద రెండవ పర్యాయం నిధులు డ్రా చేసారు. కనుపూరు కాలువ నుండి సాగునీటి కాలువలకు దాని ద్వారా బ్రాంచి కాలువలకు వీటి ద్వారా పంట పొలాలకు నిరందించేందుకు సుమారు 500షటర్లు అమర్చారు.ఒక్కొక్క షటర్ ప్రమాణం 20సంవత్సరాలు కాగా అవి మరమత్తులకు లోనైతే జనవరరుల శాఖ కార్యాలయంలో వాటిని అప్పగిం చాలని,ఆ విధంగా అప్పగించకుండా వాటికి రంగులు పూసి కొత్తగా అమిర్చనట్లు బిల్లులు చేసుకు న్నారు.సమగ్ర విచారణ జరిపాలని బిజెపి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, నారాయణరావు,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దం



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 16,ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కోసం అమరణ దీక్ష చేసి అమరజీవిగా నిలిచిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆశ యసాధనకై ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నగర పాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ తెలిపారు.శ్రీ పొట్టి శ్రీ రాములు జయంతిని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని శని వారం నిర్వహించా రు.శ్రీ రాములు చిత్ర పటానికి కమిషనర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నగర పాలక వివిధ విభాగాల ఉన్నతాధికారులు పొట్టి శ్రీరాములకు శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు.దళితులకు దేవాలయ ప్రవేశం కల్పించాలంటూ పోరాడిన అభ్యుదయవాదిగా పొట్టి శ్రీరాములను కొనియాడారు.స్వతంత్ర భారతదేశ సాధనకై గాంధీ మహాత్ముడు చూపిని అహింసా మార్గంలో పయనించిన మహనీయులు పొట్టి శ్రీరాములని,వారి జయంతి సందర్బంగా నివాళులు అర్పించుకోవడం మన అదృష్టంగా భావించుకోవాలని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండండి



**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 16,ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం ఆదేశములు మేరకు,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సూచనల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ నెల్లూరు నగర పాలక సంస్థ సిటీ నియోజకవర్గం–117 పరిధిలో జరగనున్న ఎన్నికల నిర్వాహణపై కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎన్నికల సిబ్బంధితో శనివారం సమీక్ష నిర్వహించారు.నేడు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న తరుణంలో ఎన్నికల ప్రకటన తేది నుండి ఎన్నికలు పూర్తి అగునంత వరకు చేయవలసిన విధి విధానాల గురించి వివరంగా వివరించారు.ఇందులో భాగంగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటన మొదలుకుని పూర్తి అగు వరకు పాటించవలసిన విధివిధానాలు మరియు పారదర్శక ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఫ్లయింగ్ స్క్వాడ్,స్టాటికల్ సర్వైలఎన్స్ టీం,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట పోస్టల్ బ్యాలెట్ ఎలక్ట్రానికల్లి ట్రాన్సిమిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్,ఫేసిలేటేషన్ సెంటర్స్ హోం ఓటింగ్,మెటీరియల్ మేనేజ్మెంట్,పోలింగ్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్,సార్టింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ టు సెక్టార్ ఆఫీసర్స్,ఆర్ ఓ టేబుల్,ఐ.టి అప్లికేషన్స్,ఈ సువిధ,ఎన్.జి.ఆర్.ఎస్.సి విజిల్ మొబైల్ యాప్ ఈ.వి.ఎమ్.ఎస్ మొబైల్ యాప్,స్ట్రాంగ్ రూమ్ అరేంజ్మెంట్స్ తదితర అంశాలపై ఎన్నికల సిబ్బందితో ఆర్.ఓ చర్చించారు. ఈ.ఎ స్.ఎమ్.ఎస్. బృందం చెక్ పోస్టుల నిర్వాహణను ప్రణాళికాబద్దంగా నిరవహించాలని,ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీల్లో మద్యం,ధనం,మారణాయుధాలు పట్టుబడిన సందర్బాల్లో తీసుకోవాల్సి న చర్యలు,ప్రొసీజర్ ను ఆర్.ఓ వివరించారు.ఎన్నికల విధులను ప్రతిఒక్కరూ నిబద్దతతో నిర్వహించాలని,బాధ్యత ఎరిగి ప్రవర్తించాలని సూచించారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో సిబ్బందికి వర్తించే ప్రత్యేక అధికారులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించాలి,ఎన్నికల కోడ్ అమలులోవారికి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించాలని రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ శర్మద,ఎ.ఈ.ఆర్.ఓ దేవీ కుమారీ,డి.సి.పి వెంకరమణ,తహశీల్దార్ లు వెంకటేశ్వరరావు,ప్రసాద్ రావు,టి.పి.ఆర్.ఓ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జగన్ అరాచక ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి



**ఆత్మకూరు, మార్చి16,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపంలో శనివారం ఆనం విత్ ప్రొఫిషనల్ అండ్ ఎంగస్టర్స్ కనెక్టివిటీ ఆధ్వర్యంలో ఆతీ ్మయ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా నియోజకవర్గ పరిధిలోని టిడిపి కి చెందిన ముఖ్య నాయకులు , ఆనం అభిమానులు ఆనం విత్ ప్రొఫిషనల్‌కు సంబంధించిన నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈసందర్బంగా ఆనం మాట్లాడుతూ రానున్న ఎన్నికలు రాష్ట్ర చరిత్రకు అత్యంత కీలకమన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు , నిరుద్యోగయువతకు , రాష్ట్ర భవిష్యత్తుకు ఈ ఎన్నికలు కీలకం కాబోతున్నాయ న్నారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్ళలోలక్షల కోట్ల ప్రజాధనాన్ని పంచడం , దోచుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన సమస్యల పరిష్కారానికి గాని, అభివృద్ధిపరమైన పనులకు కానీ ప్రాధాన్యతనివ్వకుండా మొండిచేయి చూపారన్నారు. చిలకలూరిపేటలో ఆదివారం జరిగే బహిరంగ సభలో తెలుగుదేశం, జనసేన, బిజెపిలకు సంబంధించి ఉమ్మడి మానిఫెస్టోకు సంబంధించినఅంశాలను ప్రకటిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధిని, యువత అభివృద్ధిని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ మూడు పార్టీలు కలయిక ఏర్పడిందన్నారు. చిలకలూరి పేట బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్రమోడితో పాటు ముఖ్యమైన జాతీయ నాయకులు పాల్గొంటారన్నారు. వారి ప్రసంగాల్లో రాష్ట్ర భవిష్యత్తుకు పలు కీలకమైన విషయాలు తెలియజే స్తారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 2014లో సంవత్సరాలు వైసిపి ప్రతిపక్ష పార్టీగా , మరో 2019 నుంచి ఈ ఐదు సంవత్సరాల్లో అధికార పక్ష శాసనసభ్యునిగా ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గతంలో తాము చేసి పనులు తప్ప ఎక్కడా గుప్పెడు మట్టికూడా చల్లిన పాపాన పోలేదన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ఓటర్లు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధిని ఆకాంక్షించి రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా తనను, పార్లమెంటరీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరోసారి అధికారం చేపట్టేందుకు అందరూ నడుం భిగించి విపత్కర సమయంలో శక్తివంచన లేకుండా పనిచేయాలని ఆనం కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్‌కార్యదర్శి దావా పెంచలరావ్, నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర టిడిపి నాయకులు తుంగా ఇందూధర్‌రెడ్డి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, సుంకర పెంచలచౌదరి పాల్గొన్నారు.

# పోలంరెడ్డి పయనమెటు ?



**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త** : రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మారిన పరిస్థితుల దృష్ట్యా కోవూరు నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అధిష్టానవర్గం ఎంపిక చేయడం విధితమే ఈ మేరకు ప్రస్తుత కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి శుక్రవారం రాత్రి రాజుపాలెంలో సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తల అభీష్టం మేరకే తాము నడుచుకుం టామని ఘాటుగా పేర్కొనడం జరిగింది. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సైతం టీడీపీ అధిష్టానవర్గంపై ఘాటుగా కూడా విమర్శలు చేయడం జరిగింది. 2014 ఎన్నికల్లో అప్పట్లో చంద్రబాబు నాయుడు పిలిస్తేనే తాను టీడీపీలో చేరానని, ప్రస్తుత ఎన్నికల్లో తన కుమారుడు దినేష్‌రెడ్డికి రెండు సంవత్సరాల ముందే టికెట్ ఇస్తానని ప్రకటించి ప్రచారం కూడా చేసుకోవమని చెప్పడం జరిగినా.. ప్రస్తుతం అధిష్టానవర్గం మాట తప్పడం ఎంతవరకు సబబని ఘాటుగా విమర్శలు చేశారు. పల్లెంలో అన్నంతో పాటు కూరలు వడ్డించి తీరా తినేసరికి లాగేశారని , ఈ పరిస్థితిలో కార్యకర్తల అభీష్టం మేరకు రానున్న ఎన్నికల బరిలో తాను తప్పక ఉంటానని దినేష్‌రెడ్డి కూడా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎట్టి పరిస్థితిలో టీడీపీ అధిష్టానవర్గం తీరు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో టీడీపీ అధిష్టానవర్గం ఏ చర్యలు తీసుకుంటుందో అని పార్టీ నాయకుల్లో గుసగుసలు బయలుదేరాయి. ఎన్నికల బరిలో ఉండడమా.. లేక పార్టీ మారడమా.. అనే విషయాలపై ఇంకా పూర్తిస్థాయిలో పోలంరెడ్డి వర్గీయులు ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే వైసీపీ సీనియర్ నాయకులు కూడా పోలంరెడ్డి వర్గీయులతో టచ్‌లో ఉన్నట్లు సమాచారం. ఏ విధంగా అయినా పోలంరెడ్డి వర్గాన్ని వైసీపీలోకి లాగేందుకు నెల్లూరులోని ఒక వర్గం పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. కొంతమంది వైసీపీ సీనియర్ నాయకులు కూడా పోలంరెడ్డితో ఫోన్‌లో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తం మీద కోవూరు టీడీపీలో శుక్రవారం జరిగిన సమావేశం హాట్ టాపిక్‌గా మారింది. కార్యకర్తల అభీష్టం మేరకే ఎన్నికల బరిలో ఉంటానని పోలంరెడ్డి వర్గం గట్టిగా చెప్పడం కొసమెరుపు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త :** నారాయణపురం (దక్షణమిట్ట) పాఠశాలలో శనివారం ఉదయం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మొదట అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు 1901 వ సంవత్సరం మార్చి 16న నెల్లూరు జిల్లాలోని పడమటిపల్లె అనే గ్రామంలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు ఆయన జన్మించారని తెలిపారు. అంటరాని తనంపైన ఆయన పోరాటం చేశారు. శ్రీవేణుగోపాలస్వామిలోకి దళితుల ప్రవేశం కోసం పోరాడారని అన్నారు. 1952 అక్టోబర్ 19 వ తేదిన ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి 1952 డిసెంబర్ 15 వ తేదిన దివంగతులైరని చెప్పారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్ధులు,గ్రామస్తులు కేకును కట్ చేశారు. ఈకార్యక్రమంలో టీచర్ కల్పన, గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గోన్నారు.

## వాసవీక్లబ్ ఆద్వర్యంలో ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు



**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీ క్లబ్ ఆద్వర్యంలో ఆర్యవైశ్యులు పెద్దఎత్తున అమరజీవి జయంతి వేడుకలు నిర్వహించారు.చెన్నూరురోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగాఆర్యవైశ్య ప్రముఖులు ఎంవి.శేషయ్య, తిరివీధి రాధాకృష్ణయ్య, వాసవిక్లబ్ జోన్ చైర్మన్ సొల్లేటి ప్రభాకర్,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కారంశెట్టి ప్రసాద్,క్లబ్ ప్రెసిడెంట్ పాల్గోన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నేటి తరానికి ఆదర్శం అమరజీవి పొట్టి శ్రీరాములు అని చెప్పారు. ఆంధ్రరాష్ట్రం కోసం అశువులు బాసిన త్యాగశీల అని వారు ప్రశంసించారు.దళితులను ఆలయంలోకి ప్రవేశించేందుకు పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అమరజీవి అని కొనియాడారు.ఈ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు పంచిపెట్టారు.కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు,ఆర్యవైశ్య ప్రముఖులు ఇనుగూరు బాలయ్య, దర్శిబాలు ,సి.వి.ఆర్, చిన్ని సుబ్బారావు, పి . సురేంద్ర, డి.వి కిషోర్, గాదంశెట్టి సుబ్బారావు, ఇమ్మడిశెట్టి గోవిందయ్య, వాసవీ క్లబ్ సెక్రటరీ మాలేపాటి రవికుమార్ ,ట్రెజరర్ బచ్చు సుబ్బారావు,పలువురు ఆర్యవైశ్యులు పాల్గోన్నారు.

## చేజర్లలలో టిడిపిలో పెద్దఎత్తున చేరికలు



**చేజర్ల మార్చి 16 ప్రభాతవార్త :** చేజర్ల మండలం తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో శనివారంతెలుగుదేశం పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా చేజర్ల మాజీ మండలాద్యక్షులు అన్నలూరు శ్రీనివాసులునాయుడు తన అనుచరులు వందమందికి పైగా ఆనం సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపి లో చేరిన నాయకులందరికి ఆనం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆనం మాట్లాడుతు అన్నలూరు శ్రీనివాసులునాయుడు చేరికతో చేజర్ల మండలం, ఆత్మకూరు నియోజకవర్గంలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో వేలకోట్లు ప్రజా ధానాన్ని దోచుకుందని అన్నారు.జగన్ పాలనలో ప్రజాస్వామ్యం రాజ్యాంగాలు లేవని అన్ని రకాల ప్రజల్ని ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంతమెందించేందుకే అందరు చేయిచేయి కలిపేందుకు ముందుకు వస్తున్నారని పేర్కున్నారు. అనేక మంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు.చంద్రబాబు విజయం కోసం అందరు ఏకమై ఒక ౖమాటగా పనిచేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దోపిడిని ప్రధాన అజెండా మార్చుకున్నారని విమర్శించారు.టిడిపి లక్ష్యాలను సాధించేందుకు చంద్రబాబునాయుడ్ని మరోసారి ముఖ్యమంత్రి గా చేసేందుకు కార్యకర్తలు సిద్దమౌతున్నారని అన్నారు. ఆదివారం చిలకలూరు పేటలో జరిగే బహిరంగ సభకు కోటమి నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు అచ్చాల నారాయణరెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన మహనీయుడు అమరజీవి



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త :** ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని జై భారత్ నేషనల్ పార్టీ నేతలు తెలిపారు. శనివారం కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అమరజీవి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఈ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాకినేని అరుణ, తెలంగాణా యువజన అధ్యక్షుడు సిద్దులు మాట్లాడారు. స్వాతంత్ర ఉద్యమంలో, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని తెలుగు వారికి ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రం కావాలని 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. అమరజీవి ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జై భారత్ నేషనల్ పార్టీతో కలిసి ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. జై భారత్ నేషనల్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉలవపాడు మండలంలో టీడీపీలోకి భారీ చేరికలు



**ఉలవపాడు, మార్చి 16, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని హరిజనపాలెం, చైతన్యనగర్, చిన్నపల్లెపాలెం, అలగాయపాలెం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. ఈ గ్రామాలలో భారీ సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి టీడీపీ,బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు. నాగేశ్వరరావు వారందరిని పాదర్శకంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ స్వాగతం పలికారు. మీ అందరికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని, రాబోయే ప్రభుత్వంలో అందరికి న్యాయం చేస్తామని, ఎప్పుడు ఏ కష్టం వచ్చినా తాను నేరుగా కలవవచ్చని నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నా ప్రసాద్, నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, చిట్టా బంగారురెడ్డి, మెట్టా శ్రీనివాసులురెడ్డి, వాయిల శ్రీను, వల్లభుని రమణయ్య, నాయుడు కోటయ్య, యరమల వాసు, నాళం సుధ, మద్దెల శ్రీధర్, కొల్లి రమణయ్య, తేజ, వెంకట రమణయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అమరజీవికి నివాళులర్పించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ అమరా



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త :** అమరజీవి ఆశయాల బాటలో పయనిస్తామని ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ అమరా విజయలక్ష్మి తెలిపారు. అమరజీవి జయంతిని పురస్కరించుకుని శనివారం కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైశ్యుల అభ్యున్నతికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో వాసవీ వనితా లెజండ్స్ అధ్యక్షురాలు ఇన్నమూరు హేమలత, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే బాధ్యత వారిదే

**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం :** నగరాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దే బాధ్యత టీడీపీ నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలదేనని, వారి ఆధ్వర్యంలో నగర స్మార్ట్ సిటీగా రూపుది ద్దుకుంటుందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి చెప్పారు. శనివారం నగరంలోని 43వ డివిజనులో బాబుష్యూరిటీ -భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పీఎస్ఎం హైస్కూల్, జెండా వీధి ప్రాంతాల్లో రమాదేవి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి జరగాలంటే టీడీపీ కూటమిలదేనన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసింది నారాయణేనని తెలిపారు. జూనియర్ కళాశాలలను అనుసంధానం చేసి ఘనత నారాయణకే దక్కుతుందన్నారు. ముస్లింలు త్యాగానికి ప్రతీకలన్నారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించింది నారాయణేనని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ సతీమణి గునుకుల విజయలక్ష్మి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## సంగంలో అమరజీవి జయంతి



**సంగం మార్చి 16 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని తహసిల్దారు కార్యాలయం ప్రాంగణంలో అమరజీవి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిఐ రవినాయక్ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేశారు. నేటి తరం అటువంటి మహానీయుల్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈకార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య నేతలు పాల్గోన్నారు.

## జగనన్నను దీవించండి ప్యాన్‌గుర్తుకు ఓటెయ్యండి.



**కలిగిరి,మార్చి16, ప్రభాతవార్త;** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి ముఖ్యత్రిగా మన జగనన్ననుగెలిపించుకునేందుకు ప్యాను గుర్తుకు ఓటు వేయాలనివైసిపి ఉదయగిరి నియోజకవర్గ అబ్యర్థి మేకపాటి రాజగోపాలరెడ్డి తెలిపారు. శనివారం కలిగిరి మండలంలోని తూర్పుగుడ్లదొన, పడమర గుడ్లదొన, ఎరుకుల రెడ్డిపాళెం గ్రామ పంచాయితీలలో విజయ సంకల్ప యాత్ర జరగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాలరెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమం ఒక్క జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు.గతంలో ఎందరో ముక్యమంత్రులు వచ్చినా ఇంతసంక్షేమం చేసిన వ్యక్తి ఇప్పటివరకు ఎవ్వరూ లేరన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి సంక్షేమంలో వరవడి తీసుకువస్తే ఆయన బిడ్డ మనందరి జగనన్న రెండడుగులు ముందుకు వేసి ప్రతిఇంటికీ సంక్షేమాన్ని అందించి దేశంలోనే ముందువరసలో నిలిచిన ఏకైక నాయకుడన్నారు. అలాంటి నాయకుడుగెలవాలన్నా మరలా సంక్షేమం ఆగకుండా నడవాలన్నా మురలా మనందరం జగన్నను గెలిపించుకోవాలని రాజగోపాలరెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా జలజీవన్ పనులు...అవస్తలు పడుతున్న ప్రజలు



**ఉదయగిరి,మార్చి16,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామంలోగల బిసి కాలనీలో గత నెల రోజుల నుండి తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక బిసి కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యలను తెలుగుసుకున్న గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన బిసి కాలనీని పరిశృలించగా అక్కడ ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్‌పథకం ఏర్పాటులో లోపాలను ఆమె పరిశీలించారు.పనులు చేపట్టిన కాంట్రాక్టర్ అరకొర పనులు చేసి గుంతలు ఏర్పాటు చేసి వాటర్ కనెక్ట్‌చేయడకపోవడంతో నీటి సరఫరా లేక త్రాగునీటి కొరకు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లగా వారి నుండి ఎలాంటి స్పందనా లేకపోవడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినట్లు ఆమె తెలిపారు.జలజీవన్ మిషన్ కింద ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి కరెంట్ మోటర్ల ద్వారా నీటిని అందించి ప్రజలకు సురక్షితమైన నీరు అందించే విధంగా క్రమబద్ధంగా చేయాల్సిన పనులను కాంట్రాక్టర్ అలసత్వం వలన దాదాపు నేడు 120 కుటుంబాలకు నీరులేకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామసర్పంచ్‌గా ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లినా స్పందించడంలేదని ఇది చాలా దురదృష్టకరమని ఆమె తెలిపారు.

## అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుకు ఘననివాళి



**ఉదయగిరి,మార్చి16,ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయక ళాశాల డీన్ టి.గోపికృష్ణ ముందుగా మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ముద్దుబిడ్డ,త్యాగశీలి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన సేవలను ఆయన కొనియాడారు.ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగా ఆంధ్రరాష్ట్రం అవతరించిందని తెలిపారు.ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆద్వర్యంలో అమరజీవికి ఘన నివాళులు

**పొదలకూరు మార్చి 16 ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములు 123 వ జయంతి సందర్భంగా పొదలకూరు పట్టణంలో ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పిరించారు. పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. పట్టణంలో 2 ప్రాంతాలలో అమరజీవికి భారీ ఎత్తున నివాళు లర్పిస్తు జయంతిని ద్విగ్విజయం చేశారు. తొలుత బస్టాండ్ ప్రాంతంలో చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు అమర్తలూరు చెంచయ్య,రూరల్ వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ వంటి నాయకులు ఆద్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆకూలురు హేమంత్ ,ఆకులూరు మధు, ఆద్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.పై రెండు కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు తన్నీరు సురేష్ బాబు, పొదలకూరు టౌన్ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు గుర్రం మీరా మధు,పొదలకూరు మండల ఆర్యవైశ్య యువజన అద్యక్షులు పైడా కామేశ్వరరావు వంటి ప్రముఖులు రెండు కార్యక్రమాలలో పాల్గోన్నారు.



## అమరజీవికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విష్ణు




**బిట్రగుంట, మార్చి 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలోని అమరజీవి స్మారకభవనంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా భాషాప్రయుక్త ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని విష్ణు తెలిపారు. ఆ మహనీయుడు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు విష్ణువర్దన్‌రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

## అమరజీవికి భారతరత్న అవార్డు ప్రకటించాలి

**కావలి, మార్చి 16 ప్రభాతవార్త :** అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారతరత్న అవార్డును ప్రకటించాలని కావలి ఆర్యవైశ్య నేతలు డిమాండ్ చేశారు. అమరజీవి ఆశయాల బాటలో పయనిస్తామని తెలిపారు. అమరజీవి జయంతి సందర్భంగా కావలి పట్టణం ట్రంకురోడ్డులోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు డాక్టర్ పాదర్తి నాగరాజు, మాజీ ఎయంసి డైరెక్టర్, టిడిపి ఆర్యవైశ్య నేత తిరివీధి ప్రసాద్, పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి రామకృష్ణ, గాదంశెట్టి మధుసూదన్‌రావు, ఏల్చూరు రవి, వేమూరు శ్రీనివాసులు, చెన్నా కొండలరావు, తదితరులు పాల్గొని మాట్లాడారు. అమరజీవి త్యాగఫలితమే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. విజయవాడ నగరంలో అమరజీవికి 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. విజయవాడలోని గన్నవరం విమానాశ్రయానికి అమరజీవి నామకరణం చేయాలన్నారు. 2026 మార్చి 16 సంవత్సరానికి వచ్చే పొట్టి శ్రీరాములు 125 జయంతి ఉత్సవాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.



## 4 కోట్ల 80 లక్షల వ్యయంతో సిమెంట్స్ రోడ్లు, కల్వర్టులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి 16 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని బుడమగుంటలో 4 కోట్ల 80 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు సిమెంట్ రోడ్లు, కల్వర్టులను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టిన సమయంలో బుడమగుంట వాసులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఆనాడే తక్షణం స్పందించి నిధులు మంజూరు చేయించానన్నారు. శరవేగంగా పనులు పూర్తయ్యాయన్నారు. బుడమగుంట వాసుల సమస్యలకు పరిష్కారం లభించిందన్నారు.అనంతరం అర్హులైన పేదలకు నివేశన స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, లిడ్‌క్యాప్ డైరెక్టర్ పరుసు మాల్యాద్రి, స్థానిక నాయకులు జయరామిరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, రమేష్, వెంకయ్య,బుజ్జయ్య, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం జరిగే స్పందన కార్యక్రమం రద్దు

**నెల్లూరు అర్బన్,మార్చి16,ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లాలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ శనివారం విడుదల చేసిందని,దీనితో జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందుకు స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలియజేశారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి స్పందనలో అర్జీలు ఇవ్వడానికి రావద్దని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మనుబోలులో రెండు పదో తరగతి పరీక్షా కేంద్రాలు

**మనుబోలు, మార్చి 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలులో రెండు పదో తరగతి పరీక్షా కేంద్రాలలో 399మంది పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు. మనుబోలు బాలుర హైస్కూల్‌లో 189 మంది, గర్ల్స్ హైస్కూల్‌లో 210 మంది మొత్తం 399 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈనెల 18వ తేదీ సోమవారం నుండి 27వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సంగతి తెలిసిందే. జంబ్లింగ్ విధానంలో ఈ రెండు సెంటర్లలో పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తారు. మండలంలోని బద్దెవోలు, వెంకన్నపాలెం, మడమనూరు, వీరంపల్లి, అక్కంపేట గ్రామాల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు ఈ రెండు సెంటర్లలో పరీక్షలు రాయనున్నారు. బాలికల హైస్కూల్‌లో చీఫ్‌గా ఆ పాఠశాల హెచ్ఎం వసంతకుమారి, డిపార్టుమెంట్ ఆఫీసర్‌గా శ్రీహరి, అలాగే బాలుర హైస్కూల్ చీఫ్‌గా సైదాపురం నుంచి కాంతారావు, బాలుర హైస్కూల్ డిపార్టుమెంట్ ఆఫీసర్‌గా డీవీడీ కుమార్ పర్యవేక్షిస్తారు. 18వ తేదీ ఉదయం 9.30గంటల నుండి 12గంటల వరకు పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం నెంబర్లను వేస్తారు. ఇప్పటికే పదో తరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నాపత్రాలు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నాయి.

## ఎన్నికల మార్గదర్శకాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో కోవూరు నియోజకవర్గం పరిధిలో జరగనున్న ఎన్నికల నిర్వహణపై వివిధ శాఖల ఎన్నికల అధికారులతో కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ శనివారం ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన తేదీ నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు చేపట్టవలసిన విధి విధానాలపై ప్రతి ఉద్యోగి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈఎస్ఎంఎస్ బృందం చెక్‌పోర్టు నిర్వహణ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధులను ప్రతి ఒక్కరూ నిబద్ధతతో నిర్వహించాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సిబ్బందికి వర్తించే ప్రత్యేక అధికారాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. సామాన్య ప్రజానీకానికి ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా సెక్టోరియల్ అధికారులు వారి వారి పరిధిలో కేటాయించిన పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే విషయాలను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఈవీఎంలపై కూడా ఈ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, తహసీల్దార్ విజయశ్రీ, తదితరులు ఉన్నారు.

## జడ్‌పీలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**నెల్లూరు అర్బన్,మార్చి16,ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,జిల్లా ప్రజాపరిషత్ డిప్యూటీ సీఈఓతో కలిసి జిల్ల ప్రజాపరిషత్ కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకొని వారు 1901వ సంవత్సరం మార్చి 16న నెల్లూరు జిల్లా పడమటిపల్లి నందు జన్మించారు.ఒక భారతీయ స్వాతంత్ర సమరయోధు డు, విప్లవకారుడు,ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్రాన్ని కలిగి ఉండటాన్ని మద్దతుగా 56రోజులపాటు నిరాహారదీక్ష చేయడం ద్వారా అతను ప్రసిద్ధి చెందగా,1952 డిసెంబర్ 15వ తేదీన మరణించారు.అంధ్రుల ఆశయ సాధనకోసం ఆయన చేసిన త్యాగానికి ఆంధ్రప్రాంతాల్లో ఆమరజీవిగా గౌరవింపబడ్డారు.పొట్టి శ్రీరాములు మరణించిన 3రోజుల తర్వాత అప్పటి భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారు.ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అశువులు బాసిన మన పొట్టి శ్రీరాములు త్యాగాలను వారి జయంతి సందర్భంగా స్మరించుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములుకి మనమందరం నివాళులు అర్పిద్దామన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ పరిపాలనా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బోగోలు మండలంలో బిఎస్ఎఫ్ బలగాల కవాతు



**బిట్రగుంట, మార్చి 16 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని కొండబిట్రగుంట, పాతబిట్రగుంట, కడనూతల, ముంగమూరు గ్రామాలలో శనివారం కావలి రూరల్ సిఐ నాగభూషణం ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ పారా మిలిటరీ బలగాలు కవాతు నిర్వహించాయి. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో వుంచుకుని గ్రామాలలో శాంతిభద్రతలతో పాటు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా మానసిక ధైర్యాన్ని నింపేందుకు ఈ కవాతును నిర్వహించారు. అన్ని సమస్యాత్మక గ్రామాలలో పారా మిలిటరీ బలగాలచే కవాతుని నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా సిఐ తెలిపారు.

## ఆంధ్ర యూనివర్శిటీతో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వర్చువల్ ఒప్పందం



**బిట్రగుంట, మార్చి 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల శనివారం ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్ ఆంధ్ర యూనివర్శిటీతో వర్చువల్‌గా ఎంవోయు ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. భారత విద్యా మంత్రిత్వ శాఖ ఎంవోయు ప్రకారం 2020-21 విద్యా సంవత్సరం నుండి ఇందుకోసం ముందడుగు వేయగా 2021-22 విద్యా సంవత్సరంలో వన్‌స్టార్ రేటింగ్‌ను, 2022-23 సంవత్సరంలో 3.5 స్టార్ రేటింగ్‌ను సాధించామన్నారు. ఈ ఏడాది వ్యూహాత్మకంగా 2023-24 విద్యాసంవత్సరంలో ఆంధ్రా యూనివర్శిటీతో భాగస్వామ్యం ఏర్పడుతుందన్నారు. దీనివల్ల నైపుణ్యం, ఇన్నోవేషన్ ఇంక్యూబేషన్ పెన్యూషిప్ మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. ఈ ఒప్పందం కళాశాలలో ఓ మైలు రాయి సాధించిందని తెలిపారు. భవిష్యత్‌లో కళాశాల చైర్మన్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో మరెన్నో విజయాలు సాధిస్తామని చెప్పారు.

## అభివృద్ధి సంక్షేమపథకాలే వైసిపికి శ్రీరామరక్ష



**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త :** అభివృద్ధి సంక్షేమపథకాలే వైసిపికి శ్రీరామరక్ష అని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం ఇస్కపాళెం పంచాయితీ పరిధిలో లాంచనంగా ప్రచారాన్ని ప్రారంబించిన అనంతరం ఆమె మాట్లాడుతు సంక్షేమం అనే పదానికి నిర్వచనం చెప్పిన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని ఆమె కొనియాడారు. కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామాగా చేస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి,ఎంపిగా విజయసాయిరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని అభ్యర్థించారు.ఈకార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, కోడూరు మధుసూదన్‌రెడ్డి , విజెలెన్స్ కమీటి సభ్యురాలు భట్టా ప్రవల్లిక, బట్టా విల్సన్,పలువురు వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

**వరికుంటపాడు,మార్చి 16,ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారాన్ని గర్భవతులు, బాలింతలు,చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలనీ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కళావతి అన్నారు. శనివారం



మండలంలోని విరువూరు సచివాలయ పరిధిలోని కృష్ణంరాజుపల్లి అంగన్‌వాడీ సెంటర్ లో పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో అంగన్‌వాడీ కార్యకర్తలు సుబ్బమ్మ, అనుషా,సౌందర్య, ప్రసూనాంబబ, నాగూరమ్మ, రత్నమ్మ, భాగ్యమ్మ ,గర్భవతులు, బాలింతలు, కిశోరబాలికలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గంలో పేదరికాన్ని నిర్మూలించడమే ప్రధాన ఆశయం



**కావలి రూరల్, మార్చి 16 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలో పేదరికాన్ని నిర్మూలించడమే ప్రధాన ఆశయమని దాని కోసమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని పసుపులేటి ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్ విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ శనివారం తన మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా కావలి నియోజకవర్గం నలుమూలల నుండి భారీ స్థాయిలో పసుపులేటి అభిమానులు, కార్యకర్తలు ముసునూరు పమిడి కళాశాల నుండి కావలిలోని పిఎస్ఆర్ ఛారిటబుల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీ దాదాపు 2 వేల మందితో చేపట్టారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడారు. 2019 సంవత్సరం నుండి ఇప్పటి వరకు కావలి నియోజకవర్గంలో ఎన్నో స్కూల్స్, లైట్లు, గ్రామాలలో మౌలిక వసతులు, సేవా కార్యక్రమాలకు దాదాపు వంద కోట్ల రూపాయలు ఖర్చు వెచ్చించానన్నారు. కావలిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని రెండు సార్లు గెలిపించినా ఎవరికి న్యాయం జరగలేదన్నారు. ప్రజల్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డి ప్రజల రక్త మాంసాలు దోచుకుంటున్నారన్నారు. వీరు నాకు వ్యక్తిగతంగా శత్రువులు కాదన్నారు. సిద్ధాంతపరంగా మాత్రమే శత్రువులు అన్నారు. నేను బడుగు, బలహీనవర్గాలకు చెందిన వాడినని రాజకీయాలకు పనికి రావని మెడబట్టి గెంటివేశారన్నారు. నా బిసి సామాజిక వర్గ ప్రజల కోసం, వారి అభ్యున్నతి కోసం, వారిని కాపాడుకోవడం కోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఎటువంటి రాజకీయ అనుభవం లేని నాకు అండగా నిలిచిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. నా ప్రాణం పణంగా పెట్టి అయినా కాపాడుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరు సైనికులా కష్టపడి రానున్న ఎన్నికలలో నన్ను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే కావలి నియోజకవర్గాన్ని భారతదేశంలోనే నెంబర్ వన్‌గా నిలుపుతానని తెలిపారు. నా సొంత నిధులతో మ్యానిఫెస్టోలోని హామీలను అన్నింటిని అమలు చేస్తానన్నారు. హామీలు అమలు చేయకపోతే మీరు వేసే ఏ శిక్షనైనా నేను స్వీకరిస్తానన్నారు. అనంతరం పసుపులేటిని భారీ గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి టీం సభ్యులు దావులూరి శ్యామ్‌సన్, పందిటి పెనుగొండయ్య, సర్దార్, పసుపులేటి వెంకటేశ్వర్లు, షేక్ బాబు, మైనంపాటి జగదీష్, వాసు, పసుపులేటి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**వరికుంటపాడు,మార్చి 16,ప్రభాతవార్త :** అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా జగనన్న పాలన సాగిస్తున్నారనీ,అందులో భాగంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యాక్రమాన్ని నిర్వహించి,ప్రతి గ్రామంలో లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వరికుంటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండెపోగు దిలీప్‌కుమార్ అన్నారు.వరికుంటపాడు పంచాయతీ లోని జంగంరెడ్డిపల్లి ఎస్సీ కాలనీకు వెళ్ళు ప్రధాన రహదారి లో 10 లక్షల రూపాయల గడప గడపకు సంబందించిన నిధులతో చేపట్టనున్న సిమెంటు రోడ్డు కు సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ శంకుస్థాపన చేశారు.తమ గ్రామాభివృద్ధికి సహాకరించిన ఉదయగిరి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి,మండల నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో స్థానిక వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు



**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వ పాలనలో అర్హత ఉంటే చాలు అన్ని ప్రభుత్వ పథకాలు వారి ముంగిటికే చేరుతున్నాయని డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ చేయించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించాలంటే 10 నుంచి 20 వేలు దాకా ఖర్చు అవుతుందని, అయితే ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా లబ్దిదారుల డబ్బులు ఖర్చు పెట్టకుండా మొత్తం నిధులను బరించి డాక్యుమెంట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటికే ప్రభుత్వం పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జలజీవన్ మిషన చైర్మన్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

## నర్సింగ్ విద్యార్థులు ఓర్పు, సహనంతో వృత్తిలో రాణించాలి



**కావలి రూరల్, మార్చి 16 ప్రభాతవార్త :** నర్సింగ్ విద్యార్థులు తమ వృత్తిలో ఓర్పు, సహనంతో పనిచేసి అందరి మన్ననలు పొందుతూ సమాజంలో రాణించాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పుల్లారెడ్డినగర్‌లోని గొట్టిపాటి కొండపనాయుడు కళ్యాణమండపంలో శనివారం శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల 5వ వార్షికోత్స వేడుకలు ఈ కళాశాల అధినేత గోసల దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లేడీ విత్ ద ల్యాంప్ నైట్ గేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులకు క్యాంపింగ్, వారి చేత ల్యాంప్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 11 మెడికల్ కళాశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో కొన్ని పూర్తయ్యాయని, కొన్ని పూర్తి కావస్తున్నాయని తెలిపారు. నెల్లూరు జిల్లాలో కూడా హాస్పిటల్స్ రాబోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. నర్సింగ్ విద్యార్థులందరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ జగనన్న అందించడం చాలా సంతోషంగా వుందన్నారు. అందరి ఆశీస్సులు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వుండాలని తెలిపారు. రానున్న ఎన్నికలలో మరలా సియంగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించేందుకు సిద్ధంగా వుండాలన్నారు. నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆ వృత్తిలో ఉన్నతమైన స్థానం సాధించాలన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నరేంద్ర మాట్లాడుతూ నైట్ గేల్ గొప్పతనాన్ని తెలియజేశారు. నర్సులు లేకుండా డాక్టర్లు ఏమి చేయలేరన్నారు. డాక్టర్లు ఎంత ముఖ్యమో నర్సులు కూడాఎంతే ముఖ్యమని తెలిపారు. ఆపరేషన్ తర్వాత నర్సులు కీలకమన్నారు. ఒక కమిట్‌మెంట్‌తో పనిచేయాలన్నారు. మంచి స్కిల్స్‌తో పనిచేసినట్లయితే ఎక్కడైనా రాణించవచ్చని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సొసైటీలో మంచి నర్సులుగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఉపాధ్యాయులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి గ్రూపుకు రుణాలు అందించాలి

**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హత ఉన్న ప్రతి గ్రూపుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించేలా వీవోఏలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ వీవోఏలు పొదుపు గ్రూపుల సమావేశాలను క్రమం తప్పకుంఆ ఏర్పాటు చేసుకునేలా దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు క్రమం తసప్పకుండా తిరిగి చెల్లించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండేలా చూడాలన్నారు. అర్హత ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి రుణాలు కూడా అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాము, సౌరీ, వసంత, పద్మ, తదితరులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కార్యాలయంలలో శనివారం ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆశయ సాధనకు ఆ మహనీయుడు చేసిన త్యాగం ప్రతి ఒక్కరూ మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం అశువులు బాసిన పొట్టి శ్రీరాములు త్యాగాలను వారి జయంతి సందర్భంగా స్మరించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు లీలాప్రకాష్, శ్రీకాంత్, రమేష్, అనూప్‌రెడ్డి, సుధాకర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీపొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం



**నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య :** నెల్లూరు జిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేటలో శ్రీ పొట్టి శ్రీరాములుజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా తూర్పురాలయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ,వైకాపా జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరు వైకాపా పార్లమెంట్ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డిలు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపతానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగువారికి రా ష్ట్ర ఏర్పాటుకోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ముఖ్యఅతిథలులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్, వైకాపా నగర శాసనసభ అబ ్యర్థి ఖలీల్ , రేపాల శ్రీనివాసరావు,అర్బన్ ఆర్యవైవ్యసంఘం అధ్యక్షులు బైసాని జ్యోతి ప్రసాద్, శ్రీరాం సురేష్, పెంచ లకుమార్, మేడా కామేశ్వరరావు, మల్లికార్జున, నున్నా రమేష్, చందు, సత్యకృష్ణ, గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దవరం ఎంపీపీఎస్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలు



**రాపూరు, మార్చి 16, ప్రభాతవార్త :** రాపూరు మండలం సిద్ధవరం గ్రామంలోని ఎంపీపీ ఎస్ మెయిన్ పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు సూచనలు మేరకు శనివారం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 123వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని సయ్యద్ షకీల, ఉపాధ్యాయులు షేక్ ఎం.గౌస్ మొహిద్దీన్, పాఠశాల విద్యార్థులు అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా షకీల గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని స్మరించుకోవాలని అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16వ తేదీన నెల్లూరులో జన్మించారని, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం విశేషంగా కృషి చేసి తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని మద్రాసు రాష్ట్రం నుంచి విడదీయాలని డిమాండ్ చేస్తూ తెలుగు ప్రజల కోసం 56 రోజులు ఆమరణ దీక్ష చేసి 1952 డిసెంబర్ 15వ తేదీన ఆయన తుది శ్వాస విడిచారని పేర్కొన్నారు. ఆయన త్యాగ ప్రాణ ఫలితగా 1953 అక్టోబర్ 1వ తేదీన తెలుగు మాట్లాడే ప్రజల కోసం కర్నూల్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారని అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరులో జన్మించడం జిల్లాకి గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

## ఎన్నికల మార్గదర్శకాలపై పూర్తిస్థాయిలో అవగాహన



**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో ఎంసీసీ బృందం సభ్యులు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు సీఐ శ్రీనివాసరావు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంసీసీ బృందం సభ్యులతో తహసీల్దార్లు, ఎంపీడీవోలు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బృందం సభ్యులు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన మార్గదర్శ సూత్రాలను పూర్తిగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. కోడ్ అమలులోకి వచ్చిన 24 గంటల్లోగా ప్రభుత్వ ఆఫీసుల వద్ద రాజకీయ నేతల పోస్టర్లు, కట్ అవుట్‌లు నిబంధనల మేరకు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇళ్లకు అతికించి స్టిక్కర్‌లు, జెండాలు కూడా తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఆ ఇంటి యజమాని వాటని పెట్టుకోవాలంటే సంబంధింత తహసీల్దార్ వద్ద అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించిన మొత్తం ఖర్చులు సంబంధిత పార్టీ యొక్క అభ్యర్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంసీసీ బృందం సభ్యులు ఎప్పటికప్పుడు ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో శ్రీరామాంజనేయులు, లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## రక్తదానం.. ప్రాణదానంతో సమానం



**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నెల్లూరు రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో యువత రక్తదానం చేయడంపై మక్కువ చూపడం అభినందనీయమన్నారు. ఇదేస్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నెల్లూరు రెడ్‌క్రాస్ సంస్థ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలయ మాట్లాడుతూ గీతాంజలి కళాశాల విద్యార్థులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా 129 యూనిట్ల రక్తాన్ని అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని తమ కళాశాల ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## టీడీపీలో చేరిన కొడవాటి



**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23, 30వ డివిజన్లకు చెందిన కొడవాటి ఆంజనేయులు, కూకటి రాజేష్‌లు, శనివారం నగరంలోని టీడీపీ రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. చేరిన వారందరికి కండువాలను కప్పి సాదరంగా శ్రీధర్‌రెడ్డి పార్టీలోక ఆహ్వానించాడు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని శ్రీధర్‌రెడ్డి అన్నాడు. జిల్లాలో 10కి 10 స్థానాలను టీడీపీ కైవసం చేటుకుంటుందన్నాడు. ఈ కార్యక్రమంలో మోపూరు నాగేంద్ర, కే గోపి, ఎమ్ మాధవ, ఆర్ కృష్ణశెట్టి, షేక్ జావీద్, డి సాయి, వెంకటేష్, సుకసుమార్, వినయ్, మేకల మధు, నెల్లిపూడి సుధాకర్, నన్నం శ్రీనివాసులు, సికారి భాస్కర్, చిన్న మల్లిఖార్జున, బిరదవోలఅఉ కృష్ణ, రామచంద్ర, గాలాజు శివాచారి, కత్తి హరిబాబు, బి సుధీర్, బద్రి, నరేంద్ర, వెంకటేశ్వర్లు, మున్వర్, దేవాళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్‌అజీజ్‌తో భేటీ అయిన శాంతకమారి



**నెల్లూర మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌తో, నగరం లోని హరనాద ్పురంలో ఉన్న అజీజ్ నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మేకపాటి శాంతకుమారి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అజీజ్ సతీమణి షర్మిల శాంతకు మారికి శాలువా కప్పి ఇంట్లోకి ఆహ్వానిం చారు. అనంతరం శాంతకుమారి అబ్దుల్ అజీజ్ దంపతులకి శాలువా కప్పి, పూలబొక్కేతో సన్మానించారు.

## మెరిట్ జాబితా విడుదల

**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం :** దర్గామిట్టలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న నర్సింగు కాలేజీలో ఖాళీగా క్లాస్‌రూమ్ అటెండర్ ఉద్యోగానికి ఇటీవల దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఫైనల్ మెరిట్ లిస్టు, సెలక్షన్ లిస్టుని విడుదల చేశామని ఆ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కోమలమ్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు కోసం ఎస్పీఎస్ఆర్‌నెల్లూరు.ఏపీ.జీవోవి.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌లో పొందుపరచామని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## పశు సంవర్ధక సథకాలపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :** పశు సంవర్ధక శాఖలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన పశు సంవర్ధక శాఖ సహాయకులు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో శనివారం రైతుభరోసా కేంద్రాల్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి అవాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పశు సహాయకులు వారి వారి పరిధిలో రైతులకు పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందించే వివిధ పథకాలు వారిలో అవగాహన కల్పించి అవి వారికి అందించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మేలుజాతి పశువుల ఉత్పత్తిపై పాడి రైతుల్లో అవగాహన కల్పించేలా కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు , విడవలూరు మండలాల్లో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పశు సహాయకులు ఉన్నారు.

## ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలిపిన విడవలూరు నేతలు



**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం :** కోవూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి, విడవలూరు మండల మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు ముఖ్యనేతలు, కార్యకర్తలు కలిసి మద్దతు తెలియచేశారు. ఈ సందర్భంగా నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వీపిఆర్ నివాసంలో ప్రశాంతిరెడ్డికి శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలను అందచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలుపుకి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు సుమారు 300మంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన



**నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్‌కిషోర్స్ రత్నం విద్యార్థులు సైన్స్ చిల్డ్రన్స్ కాన్ఫరెన్స్ పేరుతో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.శనివారం స్థానిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు అర్బన్,రూరల్ మండల విద్యాశాఖ అధికారులు బిక్షోలు, తిరుపాలు లు పాల్గొన్ని ప్రదర్శనను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల్లో శాస్త్రీయ పరమైన నూతన ఆలోచనలనుండి పుట్టుకువచ్చిన ఆవిష్కరణలను నేడు ఇక్కడ ప్రదర్శించటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని, అన్నీ వసతులుకల్పిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న డాక్టర్ కిషోర్స్ రత్నం విద్యాసంస్థల నిర్వహణ అభినందనీయమన్నారు. చంద్రయానం,హైడ్రాలిక్ బ్రిడ్స్, మిలిటరీ రోవర్, కార్డియాక్ సైకిల్, పిండ దశలు, రాకెట్ నమూనా, రూథర్‌ఫర్డ్ వాటర్ , సైకిల్ రోబోట్, తదితర నమూనాలు ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రత్నం విద్యాసంస్థల జిఎం రామూర్తి నాయుడు, జిఎం అజయ్‌సింగ్, ఏఓ సునీల్, ప్రిన్సిపాల్ మణిమాల, ప్రపూర్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ మాట తప్పరు



**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం** మాజీమంత్రి పొంగూరు నారాయణ మాట ఇస్తే ఆ మాటను నెరవేర్చి తీరుతాడని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ కుమార్తె షరణి తెలిపారు. శని వారం నగరంలోని 3వ డివిజనులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్ర మంలో షరణి పాల్గొన్నారు. ఈ సందర్భం గా స్థానికుల సమస్యలను అడిగితెలు సుకు న్నారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న గిరిను లుపలు సమస్యలను ఆమె దృష్టికి తీసువ చ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నారాయణని గెలిస్తే మీ సమస్యలు తీరిపో తా యన్నారు. నిరుపేదలకు పిల్లలకు దుస్తులను పంపిణీ చేయమని చెప్పారని, గతంలోనే నారాయణకి ఇక్కడి పరిస్థితులు తెలుసన్నారు. నగరాన్ని అభివృద్ధి చేయాలని నారాయణ కంకణం కట్టుకున్నాడన్నారు. నగరంలో దోమల బెడద నుంచి కాపాడలంటే అది నారాయణకే సాధ్యమన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను 90పూరిత చేశాడని, మిగిలిన 10శాతం పనులను కూడా టీడీపీ అధికారంలోకి రాగానే పూర్తి చేస్తాడని షరణి తెలిపింది. నగర అధ్యక్షుడు మామిడాల మధు, పొత్తూరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంక్షేమ పథకాలు అందరికీ అందాలి

**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం** ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాలు అందరికీ అందాలని డీఎంహెచ్ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య అన్నాడు. శనివారం స్థానిక సంతపేటలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో, జిల్లాలోని వైద్యాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష-2 మాతృవందన యోజన, ఆరోగ్యశ్రీ తదితర ఫలాలు పేద, మధ్య తరగతి ప్రజలకు నూరుశాతం అందించేందుకు డాక్టర్లు కృషి చేయాలన్నాడు. ఆరోగ్య సురక్ష-2లో రెఫరల్ సంఖ్యను పెంచాలన్నాడు. అవసవరమైన వారికి కళ్ళద్దాలు అందించాలని తెలిపాడు. హైరిస్క్ గర్భిణీలకు సరియైన మందులు అందించాలని వివరించాడు. అడల్ట్ వ్యాక్సినేషన్‌ని పటిష్టంగా అమలు చేయాని కోరాడు. కుష్టువ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి సకాలంలో వైద్య సేవలందించాలని తెలియచేశాడు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి నోడల్ అధికారి డాక్టర్ దయాకర్, డాక్టర్ రజిత, డాక్టర్ ప్రియంవద, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్, డీపీఎంఓ డాక్టర్ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌కి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలి



నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం ఎండలు తీవ్రతరం అవుతున్నాయని, విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ జిల్లా సూపరింటెండెంట్ వి విజయన్ ఆదేశించాడు. శనివారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను సకాలంలో మరమ్మత్తులు సిద్ధం చేసి ఉంచుకోవాలన్నాడు. సర్కిల్ పరిధిలో ఉన్న పనులను నెలాఖరి లోపల పూర్తి చేయాలన్నాడు. ఇంటిపైన నిర్దేశించిన విధంగా సోలార్ పలకలు అమర్చుకుంటే వాటి ద్వారా 300 యూనిట్లు విద్యుత్‌ని ఉచితంగా వాడుకోవచ్చన్నాడు. విద్యుత్ స్థంబాలకు ఎక్కడైనా క్రీపర్స్ అల్లుకుంటే, వాటిని వెంటనే తొలగించాలన్నాడు. పదవ తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో నిరవధిక విద్యుత్‌ని అందించాలని తెలిపాడు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ అధికారి మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర పాల్గొన్నారు.

## విద్యార్థులు వత్తిడిని జయించి విజయాలు సాధించాలి



**వింజమూరు,మార్చి16,ప్రభాతవార్త :** 10వ తరగతి విద్యార్థులు సోమవారం నుండి జరగ నున్న పరిక్షల్లో వత్తిడిని జయించి మంచి విజ యాలను సాధించాలని ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి పేర్కొన్నారు. శనివారం వింజమూరు మండలం గుండెమడకలలోని ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సరస్వతీపూజకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరును తేవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఓబులురెడ్డి స్వగ్రామం కావడం, ప్రభుత్వ పాఠశాలను అన్ని రకాల అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు విద్యపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందించడం , విద్యార్థులకు పరిక్షా సామాగ్రిని అందించడం సంతోషకరమన్నారు. పాఠశాలలో సొంత నిధులు వెచ్చించి సరస్వతీదేవి విగ్రహం కూడా ఏర్పాటు చేశారన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించడం పాఠశాల పేరు ను నలుదిశలా వ్యాపింప చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో శివకోటారెడ్డి, మూలి మాల్యాద్రి, కె.రాము, వెంగళరావ్, సుబ్బారెడ్డి, ముంతాకోటేశ్వరరావ్, ఓబులు, పద్మావతి, జయశ్రీ, భాగ్యలక్ష్మి , స్కూల్‌కమిటీ చైర్మెన్ హాజరత్ , సురేంద్రబాబు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేపల్లికి బీజేపీ అభ్యర్థి వెంకయ్యనాయుడు కుమార్తె..!



**మనుబోలు, మార్చి 16 ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గానికి అలయన్స్‌లో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కుమార్తె దీప వెంకట్ పేరును ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. తెలుగు దేశం పార్టీ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరును ఇంత వరకు అధిష్టానం ప్రకటించకపోగా శనివారం ముప్పవరపు వెంకయ్యనాయుడు కుమార్తె దీప వెంకట్ పేరు ఖరారైనట్లు 3వ విడత జాబితాలో ఆమె పేరు ప్రకటిస్తారని కొందరు రాజకీయ నాయకులు చర్చించుకుంటున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గంపెడు ఆశతో ఈ సారి ఎలాగైనా గెలవాలని గత ఐదు సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు, ఈ మధ్య బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటు వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకులు నారా చంద్రబాబునాయుడు కూడా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని అభ్యర్థిగానే నమ్మిస్తూ వస్తున్నాడు. నిన్నటి వరకు సోమిరెడ్డి కోడలు శృతికి ఇస్తామని చెప్పుకుంటూ వచ్చారు. శనివారం అనూహ్యంగా బీజేపీ అభ్యర్థిగా దీప వెంకట్ పేరు తెరపైకి రావడం సర్వేపల్లి రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. బీజేపీలో దీపా వెంకట్(దీపమ్మ) రంగప్రవేశంతో రాజకీయ ముఖచిత్రం మారనుంది. ముప్పవరపు వెంకయ్యనాయుడు కుమార్తె పోటీ చేస్తే ఫలితాలు ఈజీగా ఉంటాయని తెలుగుదేశం,జనసేన,బీజేపీ పరిశీలకులు చెప్తున్నారు.

## నారాయణలో అరుదైన ఈఎన్‌టి శస్త్రచికిత్స



**నెల్లూరు మార్చి 16, ప్రభాతవార్త-వైద్యం** గత ఆరునెలలుగా తీవ్ర తలనొప్పి, ముక్కు సమస్యలతో బాధపడుతున్న ఒక బాలుడికి తమ ఆసుపత్రిలో అరుదైన ఈఎన్‌టి శస్త్రచికిత్స నిర్వహించామని నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆ ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఈఎన్‌టి విభాగాధిపతి డాక్టర్ కృష్ణచైతన్య కలిసి వివరించారు. పొదలకూరుకి చెందిన 12ఏళ్ళ అభినందన్ అనే బాలుడు విపరీతమైన తలనొప్పి, ముక్కుతో శ్వాస తీసుకోలేకపోవడం లాంటి సమస్యలతో తండ్రితో కలిసి తమ ఆసుపత్రికి వైద్యం కలిసి వచ్చారన్నారు. తాము అని పరీక్షలు చేసి కుడి ముక్కు సైనోనాసల్ ఫంగల్ క్వాలీ పొయిడాల్ అనే ప్రమాదకర జబ్బుకు గురైనట్లు గుర్తించామన్నారు. ఆపరేషన్ చేయడం కూడా కష్టతరమన్నారు. తాము ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఆ బాలుడి కంటిచూపుకిగాని, మెదడుకిగాని ఎలాంటి ఇబ్బందులు లేకుండా శస్త్రచికిత్సను విజయవంతం చేశామని తెలిపారు. ఇలాంటి సమస్య సాధారణంగా పెద్దవారిలో వస్తుందని, అయితే చిన్నపిల్లల్లో అత్యంత అరుదుగా మాత్రమే వస్తుందన్నారు. తమ ఆసుపత్రిలో ఉన్న అధునాతన ల్యాబ్, పరికరాలు సహకారంతో ఇలాంటి శస్త్రచికిత్సలు విజయవంతం చేస్తున్నామన్నారు. ఖరీదైన ఆపరేషన్‌ని ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేశామని వారు చెప్పారు. ఆరోగ్యశ్రీ లేనివారికి సైతం, నారాయణ ఆరోగ్యమస్తు పథకంలో రూపాయి ఖర్చు లేకుండా వైద్యాన్ని అందిస్తామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ హిమజ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ ఇంద్రనీల్, మత్తు వైద్యులు షైనీ, ఆ ఆసుపత్రి ఏజిఎం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపెద్ద శబ్దాలు చేసే బైకులు నడిపితే చర్యలు తప్పవు : సిఐ హైమారావు



**బుచ్చి మార్చి 16 ప్రభాతవార్త** యువత ఇష్టాను సారంగా మోటార్ బైకులకు పెద్దపెద్ద శబ్దాలు చేసే సైలాంసర్లు పెట్టుకొని రోడ్డుపైన వెళుతు,ప్రజల్ని భయబ్రాంతులకు గురి చేస్తున్నారని . ప్రజల్ని భయపెడుతు మోటార్‌బైకులను ఇష్టానుసారంగా నడిపితే చర్యలు తప్పవని బుచ్చి సిఐ హైమారావు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతు మోటార్‌బైకులపైన మితిమీరిన వేగంతో వెళ్లి ప్రమాదాలకు గురౌతున్నారని, తద్వారా తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కొత్తకొత్త బైకులు తీసివ్వద్దని సిఐ సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో ఇష్టానుసారంగా బైకులు ,ఆటోలు అడ్డదిడ్డంగా పెడుతున్నారని అలా పెట్టి ట్రాఫిక్ జామ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

## జనసేన ఆద్వర్యంలో కాకర్లకు ఘన స్వాగతం



**కలిగిరి, మార్చి16, ప్రభాతవార్త;**తెలుగుదేశంపార్టీ ఉదయగిరి నియోజకవర్గ అబ్యర్ధి కాకర్ల సురేష్‌కు కలిగిరిలో ఘనస్వాగతం లబించింది. కొంగాపురం మండలం సాయిపేట,ఇస్కపాళెంలో తెలుగుదేశం ప్రాచార యాత్రను ప్రారంబించేందుకు కాకర్ల సురేష్ తన అనుచర గణంతో శనివారం కలిగిరి మీదుగా బారీ వాహనాలు తోడురాగా బయలు దేరారు. ఈ విషయం తెలుసుకున్న కలిగిరి మండల జనసేన అధ్యక్షులు బండారు లక్ష్మిన్నారాయణ ఆద్వర్యంలో కలిగిరిలోని కలిగిరమ్మ గుడివద్ద బారీ స్వాగతం పలికారు. గజమాతలో సత్కరించిన నాయకులు కాకర్లకు పూలవర్షం కురించారు. బాణాసంచాకాల్చి తమ ఆనందాలను టిడిపి నాయకులతో కలసి పంచుకున్నారు.

## స్పాట్ వాల్యుయేషన్‌కు లెక్చరర్స్ తప్పనిసరిగా హాజరవ్వాలి



**నెల్లూరు,మార్చి16 ప్రభాతవార్త-విద్య** ఈనెల 18నుండి నగరంలోని స్థానిక కెపిసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభం కానున్న స్పాట్ వాల్యుషన్‌కు ఇంటర్ బోర్డు నియమించిన లెలక్చరర్స్ అందరూ రిలీవ్అయి తప్పని సరిగా హాజరు కావాలని నెల్లూరుజిల్లా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) డాక్టర్ ఏ.శ్రీనివాసులుపేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక కెపిసీ కళాశాలలో నిర్వహించిన ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లెచ్చరర్స్‌కు స్పాట్‌కు పంపిచని ప్రిన్సిపాల్స్, ఆయా కళాశాలల యాజమాన్యాలకు రోజుకు రూ.1000 చొప్పున అపరాధ రుసుము విధించటం జరుగుతుందన్నారు. అవసరమైతే ఆయా కళాశాలల అనుమతులు కూడా రద్దుచేయటం జరుగుతుందని పేర్కొన్నారు. బోర్డు నిభందనలకు విరుద్ధంగా వేసని సెలవుల్లో ఎటువంటి తరగతులు నిర్వహించకూడదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్‌సీపీ శాసనసభ అభ్యర్థిగా మేకపాటి



ఉదయగిరి,మార్చి16,ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని వైయస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్‌సీపీ శాసనసభ అభ్యర్థిగా తనను ఖరారు చేసినట్లు ఆయన తెలి పారు. అనుకున్నట్లుగానే మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడిగా తన పేరు ఖరారుచేయడం సంతోషంగా ఉందన్నారు.చెప్పాడంటే ఖచ్చితంగా చేస్తాడు అనే నమ్మకం ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డిపై ఉందని ఉడుపుల పాయలో ప్రకటించిన వైసీపీ జాబితా అందుకు నిదర్శనమని ఆయన అన్నారు .మేకపాటి కుటుంబం ఉదయగిరి ప్రజల అభివృద్ధి కొరకు కట్టుబడి ఉందని ఇన్నాళ్లు తమను ఆదరిస్తూ వస్తున్న ప్రజలు ఈసారి కూడా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడిగా తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ శాసనసభ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డిని ప్రకటించిన వెం టనే నియోజకవర్గంలోని వైసీపీ అభిమానులు,నాయకులు,కార్యకర్తలు టపాసులు కాలుస్తూ,స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.

## లోక్ అదాలత్‌లో 90 కేసులు పరిష్కారం

**కోవూరు, మార్చి 16 ప్రభాతవార్త :**



కోవూరులోని సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి. చైతన్య మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా లోక్ అదాలత్‌లో ఆ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యే కేసులకు పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సివిల్ కేసులు 51 క్రిమినల్ కేసులు39, బ్యాంకుకు సంబంధించిన కేసులు కూడా ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారం కావడం జరిగింది. ఇందుకు సంబంధించి22లక్షల మేర నగదు కూడా జమ కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు వి. రాంబాబు, వివిధ బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది, న్యాయవాదులు ఉన్నారు.

## శ్రీపొట్టిశ్రీరాములకు ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్



**నెల్లూరు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు త్యాగనీరతి వెలకట్టలేనిదని, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఎల్లప్పుడూ పదిలమని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ కూడలిలో గల అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. దేశచరిత్రలో ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు నేటికి ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారని, వారిలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఒకరన్నారు. స్వాతంత్ర్య సమరంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఎన్నో ఉద్యమాల్లో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గాంధీజీ వెంట నడిచారన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ఆయన ప్రాణ త్యాగం ఫలితమే అని అన్నారు. తెలుగు జాతిని సంఘటిత పరుస్తూ ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు శ్రీ పొట్టి శ్రీరాములు కారణం అయ్యారని కలెక్టర్ అన్నారు. స్వాతంత్ర్య సమరంలో తెలుగు వారి పాత్ర ఎనలేనిదని కలెక్టర్ తెలిపారు. దైనందిన జీవితంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితాన్ని వారి ఆశయాన్ని స్పూర్తిగా తీసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లాను ముందంజలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పిలుపునిచ్చారు.జిల్లా బీసీ సంక్షేమ అధికారి వై.వెంకటయ్య, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



**కందుకూరు,మార్చి16,ప్రభాతవార్త** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కందుకూరలోని పెద్దబజారులో గల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి కందుకూరు టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఏకీకృత కోసం,ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.నేటి యువతరానికి ఆయన స్పూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు,మురారిశెట్టి వెంకట సుబ్బారావు,కొత్త వెంకటేశ్వర్లు,కొత్తూరి వెంకట సుధాకర్,నల్లమల్లి వెంకటేశ్వర్లు,మునగా పిచ్చయ్య,ఇస్కాలా మురళి,మద్దాలి నాగరాజు,పబ్బిశెట్టి వరదరాజు,కోట కిషోర్,గుర్రం అల్లూరయ్య,నల్లమల్లి ప్రసాదు,ఇస్కాల సురేంద్ర,కంకణాల వెంకటేశ్వర్లు,మురారిశెట్టి సుదీర్,ఇస్కాల మధు,చిలకపాటి మధుబాబు,షేక్.రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో టిడిపి జెండా ఎగురవేస్తా టిడిపి అభ్యర్ధి కాకర్ల



**కొండాపురం, మార్చి 16 ప్రభాతవార్త** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తానని టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొండాపురం మండలంలోని సాయిపేట పంచాయతీ ఇసుకపాలెం గ్రామంలో తన ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పేద కుటుంబానికి చెందిన వాడినని తెలిపారు. ఎంతో కష్టపడి చదువుకొని అభివృద్ధిలోకి వచ్చానన్నారు.తన మాతృ భూమికి సేవ చేయాలన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఉదయగిరి నియోజకవర్గం ఎంతో వెనుకబడిన ప్రాంతమన్నారు. తాను గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో తిరుగుతూ ప్రజల బాధలు తెలుసుకున్నానన్నారు. ఎంతో మంది పేద కుటుంబాలను కలుసుకుని వారు కష్టాలను విన్నానన్నారు. వారి కష్టాలు తీర్చడంలో నా వంతు కృషి చేయాలని ఆలోచించే సమయంలో తన స్నేహితులు కొందరు రాజకీయం ద్వారా అయితే పేద ప్రజలను ఆదుకోవచ్చుని సలహా ఇచ్చారన్నారు. అందులో కూడా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో పనిచేయగలిగితే నియోజకవర్గ ప్రజలకు మంచి భవిష్యత్ ఉద్దేశంతో, యువనాయకుడు నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా నియోజకవర్గం అభివృద్ధి చేయాలన్న తలంపుతో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టానన్నారు. రాష్ట్రంలో పాలన చాలా భ్రష్టు పట్టిపోయిందన్నారు. ఇలాంటి సమయంలో రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. గతంలో తెలుగుదేశం పాలనలో ఉదయగిరి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత సంవత్సరాల నుంచి నియోజకవర్గం చాలా వెనుకబడిపోయిందన్నారు. రాబోయే ఎన్నికలలో మీరందరు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో పార్టీలో వర్గ విభేదాలు లేకుండా అందరు కలిసి పనిచేస్తేనే ఉదయగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యేలు కంభం విజయరామిరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, తదితర నాయకులు మాట్లాడుతూ ఉదయగిరిలో కాకర్ల సురేష్‌ను గెలిపించాలని కోరారు. టిడిపి తిరిగి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కందుకూరులో మారిన రాజకీయ కొత్త సమీకరణలు



**కందుకూరు, మార్చి16, ప్రభాతవార్త**కందుకూరు నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారిపోయాయి.గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు ప్రధాన పార్టీలో కొత్త అభ్యర్థులు తెరపైకి వచ్చారు.అంతేకాకుండా వారిని వివిధ రాజకీయ పార్టీలు అభ్యర్థులుగా ప్రకటించడం కూడా జరిగింది.ప్రధానంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా యువనేత,ప్రస్తుత టిడిపిఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావుకి దక్కింది.అలాగే వైసీపీ అభ్యర్థిగా సిట్టింగి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని కాదని కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను నియమించడం జరిగింది.ఈ క్రమంలో ఇటు నాగేశ్వరరావు,అటు బుర్రా మధుసూదన్‌యాదవ్ పట్టణం లో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఇంటూరి నాగేశ్వరరావుస్థానికుడు కావడం,గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో రాజకీయంగా క్రియాశీలక పాత్ర పోషిస్తూ వచ్చారు.వివిధ వర్గాలతో ఆయన సంప్రదింపలు జరిపి ఆయనవైపు తిప్పుకునే విధంగా ప్రయత్నిస్తూవచ్చారు.అయితే 2వ జాబితాలో ఇంటూరి నాగేశ్వరరావుకి స్థానం దక్కడంతో గత రెండురోజుల నుండి టిడిపిలో అనేక అంశాలు తెరపైకి వచ్చారు.నాగేశ్వరరావుకు టిడిపి ద్వితియశ్రేణి నాయకులు,కార్యకర్తలతో మంచి సత్‌సంబంధాలు కలగిఉంటడం ఆయనకు కలిసివచ్చింది.కాగావైసీపీ అభ్యర్ధి బుర్రా మధుసూదన్‌యాదవ్ కనిగిరి శాసనస భ్యులు కావడం,అక్కడి నుండి ఇక్కడకు అనూహ్యంగా ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది.సిట్టింగ్ శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి గత 4దశాబ్ధాలుగా కందుకూరులో ఎమ్మెల్యేగా గెలుపొం దుతూ వచ్చారు.అయితే ఆయనను తప్పించి బుర్రా మధుసూదన్‌కు ఇక్కడ చోటు దక్కించారు .మహీధర్‌రెడ్డి అనుచరులు ఇప్పటివరకు వైసీపీ పక్షానికి వెల్లలేదు.రేపో,మాపో ఎన్నికల షెడ్యూలు విడుదల కానుంది.వచ్చే నెలలో ఎన్నికలు జరగనున్నాయి.ఈ క్రమంలో మహీధర్‌రెడ్డి అనుచరులు ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసి మహీధర్‌రెడ్డి మాటమీదే నడుచుకుంటామని,మాకు మహీధర్‌రెడ్డి మాటే వేదమని తేల్చి చెప్పారు.గత 10రోజులుగా ఊరువాడ తిరిగారు.సిద్ధం సభకు కూడా వాహనాలు ఏర్పాటు చేశారు.అయితే అధికసంఖ్యలో నేతలో మహీధర్‌రెడ్డి వైపేఉన్నారు.ఈ క్రమంలో విజయసాయిరెడ్డి మహీధర్‌రెడ్డితో మంతనాలు జరిపారు.అయినా వైసీపీలో మార్పు రాలేదు.శుక్రవారం బుర్రా మధుసూదన్‌యాదవ్ తనసొంత కార్యాలయాన్ని ప్రారంభించి నియోజకవర్గంలోని నేతలను ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి మహీధర్‌రెడ్డి వర్గం దూరంగాఉండడటం గమనహారం.ఈ పరిస్థితుల్లో కందుకూరు నియోజకవర్గంలో కొత్తరాజకీయం తెరపైకి వచ్చింది.టిడిపి వైపు ఇంటూరి నాగేశ్వరరావు,వైసీపీ వైపు బుర్రా మధుసూదన్‌యాదవ్ పోటీ చేయనున్నారు.కందుకూరు నియోజకవర్గ పరిధిలోని గుడ్లూరు,ఉలవపాడు,లింగసముద్రం,వలేటివారిపాలెం,కందుకూరు రూరల్,కందుకూరు మున్సిపాలిటీ మండలాలు ఉన్నాయి.2లక్షల 20వేలకు పైగా ఓటర్లు ఉన్నారు.వీరందరూ వచ్చే ఎన్నికల్లో ఓటు వేయనున్నారు.ఓటర్లను అభ్యర్ధించడానికి ఇరుపార్టీల నేతలు ప్రచారం మొదలుపెట్టారు.